Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టివి PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 308 | హైదరాబాద్ | బుధవారం 23 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

బీఆర్ఎస్ కౌంటర్ ఎటాక్!

అధికార పార్టీపై ముప్పేటదాడి.. ఆ పార్టీ నేతల ఆస్తుల వద్దకు గులాబీ దళం

హస్తం నేతల ఆస్తుల నిగ్గుతేల్చేయత్నం

వారి ఆగడాలపై పింక్ బుక్

కాంగ్రెస్ ప్రతీకార చర్యలన్నీ నమోదు

రంగంలోకి రానున్న అగ్రనేత



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ రాష్ట్ర అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత కొన్ని ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మొత్తంగా పార్టీని టార్గెట్ చేశారు. తాజాగా కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి, అలాగే హరీశ్‌రావు, ఆయన బంధువుల భూముల వద్దకు, కేటీఆర్ బంధువుల భూముల వద్దకు కాంగ్రెస్ ఎంపీల బృందం వెళ్లింది. అయితే, ఇదంతా కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని బీఆర్ఎస్ నేతలు వాదిస్తున్నా.. రాష్ట్రంలో పూర్వవైభవం రావాలంటే మరింత దూకుడు పెంచాలని గులాబీ పార్టీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో అధికార పార్టీపై ముప్పేట దాడి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు, మంత్రుల ఆస్తుల టార్గెట్‌గా గులాబీ దండు కదలాలని నిర్ణయించింది. అలాగే, సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై పింక్ బుక్ రెడీ చేస్తున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ ఆస్తుల వద్దకు బస్సుయాత్ర: కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతల ఫాంహౌస్‌లు, వారి ఆస్తుల వద్దకు బస్సుయాత్రగా వెళ్లాలని బీఆర్ఎస్ ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ వారి ఆస్తులు భారీగా పెరిగాయి. ప్రజాపాలన సంగతి ఎలా ఉన్నా.. మంత్రులు, ఎమ్మెల్యేలు.. ముఖ్యనాయకులు భారీ స్థాయిలో ఫాంహౌస్‌లు, ఇతర ఆస్తులు కూడబెట్టారన్నది బీఆర్ఎస్ ఆరోపణ. బీఆర్ఎస్ నాయకుల ఆస్తుల వద్దకు కాంగ్రెస్ నాయకులు వెళ్లిన సమయంలో 'మీ ఆస్తులెన్నో.. మా ఆస్తులెన్నో.. సుప్రీం మాజీ న్యాయమూర్తితో విచారణ జరిపిద్దాం' అని కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ నేతల ఆస్తుల వద్దకు వెళ్లి వాటి వివరాలను ప్రజలకు బహిరంగ పరచాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇందుకోసం బస్సు యాత్ర చేపట్టాలని తాజాగా నిర్ణయించింది. వచ్చే వారం, పది రోజుల్లో ఈ యాత్రకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం .

కాంగ్రెస్ అక్రమాలపై పింక్‌బుక్.. : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై.. పార్టీ నాయకులపై అనుసరిస్తున్న తీరును సైతం వదిలిపెట్టేందుకు బీఆర్ఎస్ ఇష్టపడటం లేదు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న బీఆర్ఎస్ వారి అక్రమాలను నమోదు చేసేందుకు పింక్‌బుక్ తెరిచింది. పార్టీ నాయకులపై కక్షపూరిత చర్యలు, ఉద్దేశపూర్వకంగా అణచివేసే ధోరణి, అందుకు సహకరిస్తున్న అధికార యంత్రాంగం తీరును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీగా, రాజకీయంగా, వ్యక్తిగతంగా జరుగుతున్న నష్టాన్ని నివారించేందుకు బీఆర్ఎస్ 'పింక్ బుక్' ఓపెన్ చేసింది. ప్రతిపక్ష నేతలపై సీఎం రేవంత్ ప్రతీకార చర్యలన్నీ నమోదు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక తడాకా చూపిస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పొరుగు రాష్ట్రం ఏపీలో 'లోకేష్ రెడ్ బుక్' అమలు చేస్తుండడం రాజకీయంగా ప్రత్యేక చర్చనీయాంశంగా మారుతోంది. అది చూసి ప్రతిపక్ష పార్టీగా ఐఎస్సార్ సీపీ 'జగన్ బుక్'ను ఆవిష్కరించారు. అదే తరహాలో తెలంగాణాలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 'పింక్ బుక్' ఆవిష్కరించి అమలు చేస్తోంది.

వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా

24 గంటలు కంట్రోల్ రూమ్ సేవలు వీధుల్లో విద్యుత్ అధికారులు

కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ ఐరెడ్డి విజేందర్ రెడ్డి

కరీంనగర్,సెప్టెంబర్ 22 (ప్రజాతీర్పు ప్రతినిధి)

వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఐరెడ్డి విజేందర్ రెడ్డి పేర్కొన్నారు, నిమజ్జనం జరిగే ప్రాంతాలు, ప్రధాన ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో గుర్తించిన వివిధ నిమజ్జన కేంద్రాలు, ప్రధాన ఊరేగింపు మార్గాలకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. విద్యుత్ లైన్ల కిందుగా విగ్రహాలను తరలించే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆపరేషన్ ఇంజనీర్లను ఆదేశించినట్లు చెప్పారు. ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ సంబంధిత అడ్డంకులు ఉంటే వాటిని ముందుగానే తొలగించి, విగ్రహాల తరలింపు సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు


-2వ పేజీలో

జూరాలకు నీరివ్వరూ!

పంటల రక్షణ కోసం ఐదు టీఎంసీలు కావాలి

- కర్ణాటక సీఎం డీకేకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల వినతి
- బెంగళూరు వెళ్లి విజ్ఞప్తి చేసిన తెలంగాణ బృందం
- నేడు మరోమారు భేటీ అవుదామని డీకే సూచన

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో కీలకమైన జూరాల జలాశయం కింద నీటి అవసరాలు, రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కృష్ణా జలాలను విడుదల చేయాలని తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్, సెప్టెంబరు 22 (ప్రజాతీర్పు)

మంగళవారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, మేఘారెడ్డిలతో కూడిన బృందం బెంగళూరు వెళ్లింది. అంతకుముందు హైదరాబాద్‌లో ఈ బృందం సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై జూరాల జలాశయం పరిధిలో ఆయకట్టు సమస్యలను ఆయనకు వివరించింది. కొద్దిరోజులుగా నెలకొన్న రైతుల ఆందోళనలను ప్రస్తావించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేశారు. జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృందాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటిపారుదల

-2వ పేజీలో



'వందేమాతరం' పాడకపోతే శిక్షించడానికి వీల్లేదు

1986 నాటి సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకోవాలి

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశం
- టి.ఎం.కృష్ణ పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సూచన
- లౌకికవాదం సంకుచితంగా ఉండకూడదన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- చట్టాల రూపకల్పన రాజ్యాంగం ప్రకారమే జరుగుతుందని వెల్లడి

-2లో

- నక్సలైట్ల ఆలోచనలకు అనుగుణంగా చట్టాల రూపకల్పన ఉండకూడదని స్పష్టికరణ

ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వరమే పరిహారం: రేవంత్‌రెడ్డి

అత్యాచార ఘటనలపై మానవీయ కోణంలో స్పందించాలి

సకాలంలో సహాయం, పునరావాసం అందేలా చూడాలి

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిర్మూలన చట్టం అమలుపై సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబరు 22 (ప్రజాతీర్పు)

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం1989 కింద బాధితులకు నష్ట పరిహారం సత్వరమే చెల్లించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడి పెట్టకుండా గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేయాలని చెప్పారు. బాధితుల విషయంలో మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. షాబాద్ హత్యలు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. 'ఎస్సీ, ఎస్టీల చట్టం' అమలుపై మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమా వేశం జరిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి సీఎం అధ్యక్షతన ఈ చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సమావేశం జరగగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం అధ్యక్ష తన సమావేశం కావడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయ స్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితు లకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ఈ సందర్భంగా రేవంత్ సమీక్షించారు. కేసుల

-2వ పేజీలో



విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో సర్కారు విఫలం

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 22 (ప్రజాతీర్పు)

విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని.. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారాస శాసనసభాపక్ష ఉప నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ

-2వ పేజీలో

పాలమూరు గొంతుకోసి.. ఇప్పుడు మొసలి కన్నీరు

భారాసపై విరుచుకుపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, సెప్టెంబరు 22 (ప్రజాతీర్పు)

'జూరాల వద్ద 70 టీఎంసీలు వినియోగించుకునే వీలుందని ఆనాడే హైడ్రాలజీ సంస్థలు తేల్చాయి. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ జలాశయాలు కట్టి ఉంటే నేడు నీటికి కటకట వచ్చేది కాదు. ఈ జలాశయం ఆధారంగా నిర్మించాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా భారాస నాయకులు పాలమూరు గొంతు కోశారు. ఇప్పుడేమో మొసలి కన్నీరు కార్చుతున్నారు' అంటూ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సచివాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో నెలకొన్న నీటి ఇబ్బందులకు ఎల్‌నినో ఒక్కటే కాదు... పదేళ్ల భారాస పాలనలో జరిగిన ప్రణాళికా లోపాలు, అసమర్థ నిర్ణయాలు కూడా కారణమే. జూరాల జలాశయం వద్ద నది రెండువైపులా తెలంగాణనే ఉంటుంది. ఇక్కడ వదిలేసి ఉమ్మడి రాష్ట్రాల వనరు శ్రీశైలం నుంచి నీళ్లు తీసుకునేలా



పాలమూరు-రంగారెడ్డి కట్టారు. కమీషన్ల కోసం డిజైన్లు మార్చారు. అంచనాలు పెరిగాయి కానీ రైతుల ఆయకట్టుకు నీళ్లు రాలేదు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు రూ. 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి

-2వ పేజీలో

‘వందేమాతరం’ పాడకపోతే శిక్షించడానికి వీల్లేదు

- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన పిటిషనర్ తరపు న్యాయవాది మురళీధర్‌రావు
- సొలిసిటర్ జనరల్ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్న ధర్మాసనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 (ప్రజాతీర్పు)

వందేమాతరం పాడడానికి నిరాకరించినందుకు శిక్షించకూడదని సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ‘మనఃసాక్షి కారణాల’వల్ల జాతీయ గీతం పాడడానికి నిరాకరించిన పిల్లలకు రక్షణ కల్పించిన 1986 నాటి తీర్పును దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది. మతపరమైన కారణాలతో జాతీయ గీతం పాడేందుకు నిరాకరించే వ్యక్తులకు క్రిమినల్ శిక్షలు విధించరాదని మౌఖికంగా తేల్చిచెప్పింది. జాతీయ గీతం ఏది? దాని చరణాలు ఎన్ని? వంటి అంశాలను నిర్ణయించడం కోర్టు పరిధిలో లేదని తెలిపింది. ప్రజల మనఃసాక్షికి సంబంధించిన అభ్యంతరాలను, ముఖ్యంగా మత విశ్వాసాల కారణంగా గీతాన్ని పాడలేని వ్యక్తుల హక్కులను పరిశీలిస్తామని పేర్కొంది. వందేమాతరం పూర్తి గీతాన్ని పాడడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్రం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ కర్ణాటక సంగీత విద్వాంసుడు టి.ఎం.కృష్ణ దాఖలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనాతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. 1971 నాటి ‘ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ హానర్ యాక్ట్’కు 2026లో చేసిన సవరణను సవాలు చేస్తూ ఈ పిటిషన్ దాఖలైంది. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశిస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 1986లో ‘బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ’కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో మనఃస్సాక్షి కారణాలతో జాతీయ గీతాన్ని పాడని విద్యార్థుల హక్కులను రక్షించడాన్ని గుర్తుచేసింది. అదే సూత్రం ప్రస్తుత వ్యవహారంలోనూ వర్తిస్తుందని పేర్కొంది. మతపరమైన కారణాలతో వందేమాతరాన్ని పాడని వ్యక్తిపై క్రిమినల్ చర్యలు ఉండకూడదని వెల్లడించింది. ‘జాతీయ గీతం ఏది? ఎన్ని చరణాలు ఉండాలి? అనేది ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిధిలోని అంశమని తెలియజేసింది. తమ హక్కులకు విఘాతం కలుగుతోందని భావించే వ్యక్తి లేదా మనఃసాక్షి కారణంగా జాతీయ గీతం పాడేందుకు నిరాకరించే వారిని శిక్షించకూడదని స్పష్టంచేసింది. 1986 నాటి తీర్పును పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది.

చివరి నాలుగు చరణాలపైనే అభ్యంతరం

కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రధానంగా వందేమాతరంలోని చివరి నాలుగు చరణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ చరణాల్లో దుర్గ, లక్ష్మి, సరస్వతి వంటి హిందూ దేవతల ప్రస్తావనలు ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. అలాంటి చరణాలను పౌరులు తప్పనిసరిగా పాడేలా చేయడం అంటే ఒక నిర్దిష్ట మతపరమైన లేదా భావజాలపరమైన విశ్వాసాన్ని వ్యక్తం చేయాల్సిందిగా బలవంతం చేయడమే అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇది రాజ్యాంగంలోని లౌకికవాద సూత్రానికి విరుద్ధమని పేర్కొన్నారు.

‘నేషనల్ సాంగ్’ అంటే ఏమిటో చట్టంలో స్పష్టత లేదు

“2026 నాటి సవరణ చట్టంలో ‘నేషనల్ సాంగ్’అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించలేదు. దీనివల్ల చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అలాగే కేంద్ర హోంశాఖ జారీ చేసిన మెమోరాండం గెజిట్‌లో ప్రచురించలేదు”అని పిటిషనర్ కృష్ణ తరపు న్యాయవాది డాక్టర్ ఎస్.మురళీధర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. వందేమాతరం విషయంలో ఇంతకాలం రెండు చరణాలకే ఉన్న సంప్రదాయాన్ని ప్రభుత్వం ఒక్కసారిగా ఆరు చరణాలకు మార్చిందని వాదించారు. దీనిపై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించకుండా సవరణను తొందరగా తీసుకొచ్చారని పేర్కొన్నారు.

‘డిస్టర్బెన్స్’అనే పదం అస్పష్టం

2026 జనవరి 28, జూలై 9 తేదీల్లో కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలను కూడా కృష్ణ సవాలు చేశారు. ఈ ఆదేశాల ప్రకారం వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలను అధికారిక వెర్షన్‌గా పేర్కొని, ప్రభుత్వ, అధికారిక, సాంస్కృతిక, వేడుకల్లో సామూహికంగా ఆలపించేందుకు మార్గదర్శకాలు ఇచ్చినట్లు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆదేశాలకు 2026 సవరణ చట్టంలోని శిక్షా నిబంధనలను కలిపి చూస్తే.. ఆరు చరణాలను పాడటం తప్పనిసరి చేసినట్లవుతుందని కృష్ణ వాదించారు. సవరించిన చట్టంలోని డిస్టర్బెన్స్ (అంతరాయం) అనే పదం స్పష్టత లేకుండా ఉందని కృష్ణ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

నక్సలైట్ల ఆలోచనల ప్రకారం కాదు

అమెరికా జాతీయ గీతంలో ‘ఇన్ గాడ్ వి ట్రస్ట్’వంటి పదాలు ఉన్నాయని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి ప్రస్తావించారు. అమెరికాను సానుకూల లౌకికవాదానికి ఉదాహరణగా పేర్కొంటారని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ లేవనెత్తిన అంశాలను వ్యతిరేకించారు. “లౌకికవాదం ఇంత సంకుచితంగా ఉండకూడదు. చట్టాల రూపకల్పన అనేది రా జ్యాంగం ప్రకారమే జరుగుతుంది. నక్సలైట్ల ఆలోచనలకు అనుగుణంగా చట్టాల రూపకల్పన ఉండకూడదు”అని వ్యాఖ్యానించారు. తుషార్ మెహతా వ్యాఖ్యలతో కోర్టు ప్రాంగణం ఒక్కసారిగా వేడెక్కింది. మురళీధర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని తుషార్ మెహతాను కోరారు. ప్రభుత్వ న్యాయాధికారి అలా మాట్లాడడం సరైంది కాదన్నారు. అయితే, సొలిసిటర్ జనరల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోలేదు. చట్టాన్ని గౌరవించని వారి గురించి తాను మాట్లాడనని స్పష్టం చేశారు. “నేను చెప్పినదాన్నే మళ్లీ చెప్పగలను. ఎవరైనా చట్ట ప్రకారమే నడుచుకోవాలి. నేను అన్నదానికి నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. అది రాజ్యాంగబద్ధమైన మార్గమని చెప్పాను. నక్సలైట్లు కోరుకునేది కాదని చెప్పాను. అందుకు నాకు ఎలాంటి విచారం లేదు”అని సొలిసిటర్ జనరల్ అన్నారు. ఇద్దరి మధ్య వాదోపవాదనలు జరుగుతున్న సమయంలో జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకున్నారు. “మనం రాజ్యాంగ వ్యాఖ్యానికి సంబంధించిన న్యాయపరమైన అంశానికే పరిమితం అవుదాం”అని సూచించారు. ఆ తర్వాత కూడా మురళీధర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా, “ఆ వ్యాఖ్యలను మేం పరిగణనలోకి తీసుకోవడం లేదు. రాజ్యాంగ అంశానికే పరిమితం అవుతున్నాం”అని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు.

భారీగా భూవినాశనం!

- ఎన్నడూ లేనంత ప్రమాదకర స్థితిలోకి భూమి సహజ రక్షణ వ్యవస్థలు
- అంతరిస్తున్న చిత్తడి నేలలు, అడవుల్లోని సహజ కర్బన నిల్వలు
- తీవ్రమవుతున్న మానవ నిర్మిత రసాయన పదార్థాల ముప్పు

‘ప్లానెటరీ హెల్త్ చెక్2026’నివేదికలో ఆందోళనకర అంశాలు



మానవాళి మనుగడకు అత్యంత కీలకమైన భూగ్రహ సహజ రక్షణ వ్యవస్థలు చరిత్రలోనే ఎన్నడూ లేనంత ప్రమాదకర స్థాయికి దిగజారాయని పర్యావరణ శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భూమిపై జీవం సురక్షితంగా వర్ధిల్లడానికి నిర్దేశించిన తొమ్మిది ప్రాకృతిక భూగ్రహ పరామితుల్లో ఇప్పటికే ఏడు పరామితులు సురక్షిత పరిధిని గతేడాదే దాటేశాయని.. ఈ ఏడాది పర్యావరణ విధ్వంసం మరింత పెరిగి ఇవి అధిక ప్రమాదకర రేఖకు అతిచేరువగా జరిగాయని ప్లానెటరీ హెల్త్ చెక్2026 వార్షిక నివేదిక వెల్లడించింది. జర్మనీలోని పాట్స్‌డామ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్లెఎమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్ (పీఐకే) ఆధ్వర్యంలోని 60 మంది అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం ఈ నివేదికను రూపొందించింది. న్యూయార్క్‌లో జరుగుతున్న క్లైమేట్ వీక్ వేదికగా తాజాగా విడుదలైన ఈ నివేదికలో కర్బన నిల్వలు, మానవ నిర్మిత నూతన రసాయన పదార్థాల ముప్పును ప్రత్యేకంగా ప్రస్తావించింది.

బలహీనపడుతున్న కార్బన్ సింక్‌లు

మానవ తప్పిదాల వల్ల వాతావరణంలోకి వెలువడే కర్బన ఉద్గారాలను పీల్చుకుంటూ భూమిని కాపాడుతున్న అడవులు, చిత్తడి నేలలు, సముద్రాల శోషణ సామర్థ్యం వేగంగా క్షీణిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. ఇంతకాలం సహజ రక్షణ కవచాలుగా నిలిచిన ఈ కర్బన నిల్వల సామర్థ్యాన్ని మనం వాస్తవానికంటే ఎక్కువ అంచనా వేసి ఉండొచ్చని నివేదిక ప్రధాన రచయిత డా.బోరిస్ సాక్షెవ్‌స్కీ హెచ్చరించారు. ముఖ్యంగా భూమికి ఊపిరితిత్తులాంటి అమెజాన్ వర్షాధార అడవులు కోలుకోలేని స్థాయికి చేరి గడ్డి భూములుగా మారే ప్రమాదం పొంచి ఉందని నివేదిక పేర్కొంది. అదే జరిగితే అవి వాతావరణం నుంచి కర్బనాన్ని పీల్చుకుంటూ భూతాపాన్ని తగ్గించటానికి బదులుగా, భూమిలో ఉన్న కర్బనాన్ని వాతావరణంలోకి వదిలేసి భూతాపాన్ని మరింత పెంచుతాయి.

రసాయన కాలుష్యంతో మునుపెన్నడూ లేని సంక్షోభం

ప్లాస్టిక్ వంటి ప్రకృతిలో శతాబ్దాలపాటు ఉండిపోయే రసాయనాలు, సింథటిక్ పదార్థాల కాలుష్యం మానవాళికి పెనుసవాల్‌గా మారింది. మనుషులు తయారు చేసి వాడుతున్న లక్షలాది రకాల సరికొత్త రసాయనాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తుండగా వాటి దీర్ఘకాలిక ప్రభావాలను అంచనా వేయడం కూడా అసాధ్యంగా మారుతోంది.



గూగుల్‌కు జరిమానా!

అంతర్జాతీయ సర్చ్ దిగ్గజం గూగుల్‌కు యూరోపియన్ యూనియన్‌లో గట్టి దెబ్బ తగిలింది. వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన చట్టాలను అతిక్రమించినందుకు ఆ కంపెనీ 46.3 కోట్ల డాలర్ల జరిమానా చెల్లించాలని యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఐర్లాండ్ డేటా ప్రొటెక్షన్ కమిషన్ సోమవారం ప్రకటించింది. వినియోగదారుల లోకేషన్‌కు సంబంధించిన సమాచారం, వెబ్, యాప్ ఆక్టివిటీ, లొకేషన్ హిస్టరీలు రెండింటి విషయంలో గూగుల్ చట్టాలకు తగ్గట్టుగా, పారదర్శకంగా వ్యవహరించలేదని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్లలో లొకేషన్ కచ్చితత్వానికి సంబంధించిన ఫీచర్‌ను కూడా గూగుల్ సరైన రీతిలో ఉపయోగించలేదని తమ విచారణ ద్వారా తెలిసిందని కమిషన్ వివరించింది. ఇరవై ఏడు దేశాల యూరోపియన్ యూనియన్‌లో గూగుల్ రెగ్యులేటర్‌గా ఐర్లాండ్ వ్యవహరిస్తోంది. డబ్లిన్ కేంద్రంగా పనిచేసే ఐర్లాండ్ డేటా కమిషన్ ఆరేళ్ల క్రితం గూగుల్‌పై విచారణను ప్రారంభించింది. వ్యక్తిగత గోప్యత విషయంలో ఈయూ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ నిబంధనలు గూగుల్‌లో ఎలా అమలవుతున్నాయో పరిశీలించింది. 2018 2020 మధ్యకాలానికి సంబంధించి ఈ విచారణ జరిగింది. అయితే ఈ కేసు పురాతన విధానాలకు సంబంధించిన అంశమని, 2019 నుంచి తాము కొన్ని కొత్త పద్ధతులను ప్రవేశపెట్టామని, లొకేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని మేనేజ్ చేయడం సులువు చేశామని గూగుల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈయూ గతంలో టిక్‌టాక్‌పై ఒకసారి, మెటాపై రెండుసార్లు భారీ జరిమానాలు విధించగా గూగుల్‌పై 46.4 కోట్ల డాలర్ల జరిమానా విధించడం తాజా పరిణామం. గూగూల్ విషయంలో మరో మూడు వ్యక్తిగత గోప్యత అంశాలపై విచారణ కొనసాగుతున్నట్లు ఐర్లాండ్ డేటా ప్రొటెక్షన్ కమిషన్ తెలిపింది.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వరమే పరిహారం: రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఐదేళ్లలో తగ్గిన కేసులు దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని చెప్పారు. ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్రంలో గత ఐదేళ్లలో క్రమంగా ఎస్సీ ఎస్టీలపై అత్యాచార కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి నిఘా కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జనాభా దామాషా ఆధారంగా నిధులు

దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సీఎం అన్నారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటి నుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇళ్లను మంజూరు చేశామని వివరించారు.

అందరికీ నాణ్యమైన భోజనం

రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందని రేవంత్ అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని చెప్పారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

24 గంటలు కంట్రోల్ రూమ్ సేవలు

వినాయక నిమజ్జనం రోజున విద్యుత్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ తెలిపారు.

కంట్రోల్ రూమ్ ఫోన్: 8712488004

బుధవారం ఉదయం 7:00 గంటల నుంచి గురువారం సాయంత్రం 4:00 గంటల వరకు కంట్రోల్ రూమ్‌లో అధికారులు రౌండ్ ద క్లాక్ విధులు నిర్వహిస్తారని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 8712488004 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, నిర్వాహకులు, భక్తులు విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విజేందర్ రెడ్డి కోరారు. విగ్రహాలను విద్యుత్ లైన్లకు దూరంగా తరలిస్తూ, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జూరాలకు నీరివ్వరూ!

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. జూరాల జలాశయం కింద సాగైన పంటల పరిస్థితిని, నీటి అవసరాలను రాష్ట్ర బృందం కర్ణాటక సీఎం డీకేకు వివరించింది. ఐదు టీఎంసీల నీరు అవసరమని మంత్రులు తెలిపారు. జూరాలపై ఆధారపడి ఉన్న భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టు పరిధిలో దాదాపు 5.5 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలున్నాయని వివరించారు. అవి ప్రస్తుతం కీలక దశలో ఉన్నందున వాటిని కాపాడేందుకు కర్ణాటక నుంచి కృష్ణా జలాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని వివరించారు. వర్షాలు లేక ఎగువ నుంచి జూరాలకు రావాల్సిన ప్రవాహాలు గణనీయంగా తగ్గిపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి కొరత ఏర్పడితే రైతుల ఆదాయం, జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. తాగునీటి అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఎగువన కర్ణాటకలోని నారాయణపూర్, ఆలమట్టి జలాశయాల నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. రోజుకు ఐదు వేల కూసెక్కుల చొప్పున ఒక నెలపాటు నీటిని విడుదల చేసేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో కృష్ణా పరీవాహకంలో వర్షాలు కురిసే అవకాశాలు లేకపోలేదని, ప్రస్తుతం దశలవారీగా నీటిని విడుదల చేస్తే ఉన్న వనరులతో పంటలను కాపాడుకునేందుకు వీలవుతుందని మంత్రులు డీకేకు తెలిపారు. రెండేళ్ల క్రితం కూడా ఇదే తరహా పరిస్థితులు ఏర్పడగా నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కర్ణాటక సీఎల్పీ సమావేశం కారణంగా బిజీగా ఉన్న డీకే.. బుధవారం ప్రత్యేకంగా భేటీ అవుదామని తెలంగాణ మంత్రుల బృందానికి సూచించారు. కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రి, కార్యదర్శితోపాటు ఇతర అధికారులతో భేటీ నిర్వహించి తెలంగాణ నీటి అవసరాలపై చర్చిద్దామని పేర్కొన్నారు. రాష్ట్ర అభ్యర్థనపై డీకే పూర్తి సానుకూలంగా స్పందించారని, రాష్ట్రంలోని తాగు, సాగునీటి పరిస్థితిని అర్థం చేసుకున్నారని తెలంగాణ బృంద ప్రతినిధులు ‘ఈనాడు’కు తెలిపారు. ‘కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు సరిపోతాయంటూ నాడు సంతకం చేసి తెలంగాణ వ్యవసాయానికి మరణశాసనం రాసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే’ అని మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. భారాస నాయకులు అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం బెంగళూరుకు బయలుదేరే ముందు వారు తెలంగాణ అసెంబ్లీలోని సీఎల్పీ మీడియాహాలులో విలేకరులతో మాట్లాడారు. “జూరాలకు నీటి కోసం 20వ తేదీనే కర్ణాటక సీఎంకు లేఖ రాశాం. ఇప్పుడు అక్కడికి వెళ్తున్నాం. ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాం. నీళ్లు వస్తే ఆ క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని భారాస నాయకులు హడావుడి చేస్తున్నారు. ఎల్‌నినో కారణంగా కరవు పరిస్థితులున్నాయని రైతులకు ముందే చెప్పాం. భారాస నేతలే రైతులను రెచ్చగొడుతున్నారు. 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న జూరాల కోసం భారాస పాలనలో అదనంగా ఎందుకు రిజర్వాయర్లు కట్టలేదు? 7 టీఎంసీలతో 6 లక్షల ఎకరాలు సాగు కావని కేసీఆర్‌కు తెలియదా? గట్టు, భూత్పూర్, గుడ్డెందొడ్డి రిజర్వాయర్లను నిర్మిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది” అని పేర్కొన్నారు.

విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో సీర్కారు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. “యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లు. ఇందులో 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. కేసీఆర్ విజన్‌తో దేశంలో ఎక్కడాలేని విధంగా యాదాద్రి ప్లాంట్‌ను నిర్మించారు. యాదాద్రికి జీ10, జీ11 నాణ్యతగల బొగ్గు కావాలి. కానీ, జీ13, జీ14 కోల్ వాడుతున్నారు. కొత్తగూడెంలో 800 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. ప్రభుత్వం చెప్పినట్లుగా... 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే.. బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది? రాష్ట్ర విభజన సందర్భంగా 4 వేల మెగావాట్ల విద్యుత్ ఎన్‌టీపీసీ ద్వారా ఇస్తామని చెప్పారు. మా హయాంలో తొలివిడతగా ఎన్‌టీపీసీ 1,600 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. మిగతా 2,400 మెగావాట్ల ప్లాంటు నిర్మాణంలో ఉంది. కానీ, అందులో 1,600 మెగావాట్లను తీసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరాకరించింది. ఎన్‌టీపీసీ సొంత ఖర్చుతో ప్లాంటు నిర్మించి.. కరెంటు ఇస్తామంటే 1,600 మెగావాట్లను ఎందుకు వద్దంటున్నారు? మన దగ్గర బొగ్గుతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేసి ఇస్తామని రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి ఎందుకు పీపీఏ కుదుర్చుకుంది? గులాబీ చొక్కాలకూ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని పొంగులేటి అంటున్నారు. భారాస ప్రభుత్వంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చాం” అని హరీశ్‌రావు గుర్తుచేశారు.

పాలమూరు గొంతుకోసి.. ఇప్పుడు మొసలి కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. ప్రకృతి కరవును తీసుకొస్తే.. వారు దానిని రైతుల పాలిట సంక్షోభంగా మార్చారు. పాలమూరు ప్రాజెక్టును శ్రీశైలానికి తరలించడంతో ఆర్థిక భారమే కాకుండా విద్యుత్ బిల్లుల భారం, అంతర్ రాష్ట్ర సమస్యలున్నాయి. ఇదే తీరున తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాణహిత-చేవెళ్లను మార్చారు. ప్రాజెక్టులను ప్రజల దాహం తీర్చేవిగా.. కాకుండా వారి ధనదాహం తీర్చే వనరులుగా నాటి పాలకులు చూశారు. రూ.28,000 కోట్లతో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేశామని వాళ్లు చెబుతున్నారు. కేంద్ర జలసంఘానికి(సీడబ్ల్యూసీ)కి సమర్పించిన డీపీఆర్‌లో రూ.55,000 కోట్ల అంచనాలు చూపారు. డీపీఆర్ దాచి అబద్ధాలు ఆడారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు రాసిచ్చింది కేసీఆర్, హరీశ్‌రావులు కాదా...? ఇప్పటివరకు అత్యధికంగా 280.7 టీఎంసీల కృష్ణా జలాలు వినియోగించింది మా ప్రభుత్వమే. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మేం పనులను పునఃప్రారంభించాం. 2028 జూన్ నాటికి దీన్ని పూర్తి చేస్తాం. నీటిఎద్దడి నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు కర్ణాటక నుంచి కొంత నీటిని విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం. ప్రస్తుతం జూరాలలో కొంత నీరు ఉంది. ఎల్‌నినో నేపథ్యంలో జాగ్రత్తగా వినియోగించాలి. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

పకడ్బంధీగా గణేశుడి నిమజ్జనం చేపట్టాలి..

- పొరపాట్లు జరగకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 22 (ప్రజా తీర్పు)

గణేషుడి నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని కొత్తపల్లి చెరువు, చింతకుంట కాల్వ వద్ద నిమజ్జనం ఏర్పాట్లను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, నగరపాలక కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులు విధిగా నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. నిమజ్జనం చేసే ప్రదేశం వద్ద లైటింగ్, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు సమన్వయం చేసుకొని భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కొత్తపల్లి చెరువు రెండు పాయింట్ల వద్ద నిమజ్జనం నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. చిన్న ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు రెండో పాయింటును వినియోగించాలని సూచించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. భారీ విగ్రహాల తరలింపు లో గందరగోళం తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దివస్

హిందీ భాష జాతీయ సమైక్యతకు వారధి – డా. కొమురా రెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్ ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), కరీంనగర్‌లో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కరీంనగర్‌కు చెందిన డా. కొమురా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందీ భాషకు ఉన్న ప్రాధాన్యతను, జాతీయ సమైక్యతలో హిందీ పోషిస్తున్న పాత్రను వివరించారు. భారతదేశంలోని విభిన్న భాషలు, సంస్కృతుల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడంలో హిందీ భాషకు ముఖ్యమైన స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. భాషల వైవిధ్యాన్ని గౌరవిస్తూ పరస్పర సౌహార్దాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు హిందీ భాష ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతిలో హిందీ భాష పాత్ర తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని కళాశాల హిందీ అధ్యాపకులు డా. డి. అనంతలక్ష్మి నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గోవిందారం విద్యార్థి సాఫ్ట్ బాల్ పోటీలలో జాతీయస్థాయికి ఎంపిక...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 22.

ఈ నెల 19 నుండి 22 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ వాల్ పోటీలలో పాల్గొన్న భీమారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గోవిందారంలో 9వ తరగతి చదువుతున్న బండపల్లి జశ్వంత ఈనెల 27 నుండి 30 వరకు మహారాష్ట్రలో ని శంభోజి నగర్ లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం జస్పంత్ ను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్పాక్ హుస్సేన్ ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యళ్ళ అమర్నాథ్ రెడ్డి బోయిని పెల్లి ఆనంద్ రావు సాఫ్ట్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ జిల్లా అకాడమీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చక్రధర్ రావు మాజీ కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్ పాల్గొన్నారు.



భూ ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట బాధితుల ఆందోళన – కలెక్టర్‌కు వినతి

(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్ ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22

భూ ఆక్రమణల నుంచి తమను, తమ వ్యవసాయ భూములను రక్షించాలని కోరుతూ బాధితులు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రేణికుంట గ్రామానికి చెందిన బొంగాని రాజుగౌడ్, బనాల కరుణాకర్‌లు మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల్లోని రైతులకు చెందిన వ్యవసాయ భూముల్లోకి అక్రమంగా ప్రవేశిస్తూ, తమను బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. తమ భూములకు రక్షణ కల్పించి, ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు జోక్యం చేసుకుని నిరసనకారులను నిలువరించారు. అనంతరం బాధితులు ప్లకార్డులను పక్కన పెట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



నీమంజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 22

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి రమేష్ బాబు, కౌన్సిల్ సభ్యులు .. ఏర్పాట్ల వివరాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఫోన్ ద్వారా తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు.



వేములవాడలో గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి.

- 200 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత.
- వేములవాడ పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఆలయ గుడి చెరువు వద్ద ఏర్పాట్లను మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.

(పాష సయ్యద్ వేములవాడ, ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22:

వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 320 గణేష్ మండపాల్లో గణనాథులు కొలువుదీరగా, బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం, శోభాయాత్రను "జీరో యాక్సిడెంట్ -- జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. నిమజ్జనం సందర్భంగా 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు తదితర భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పికెట్లు, పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా సహకరించాలని కోరారు.

గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో నిబంధనలు తప్పక పాటించాలి.

నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చర్యలు తప్పవు. గణేష్ మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ఆలస్యం చేయకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాటలు వినిపించడం, బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. శోభాయాత్రలో క్రమపద్ధతిలో క్యూ పాటిస్తూ, వాహనాలు మంచి కండిషన్‌లో ఉండేలా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన పోలీస్ వారికి సమాచారం అందించాలి. శోభాయాత్ర సందర్భంగా పాల్గొనే భక్తులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

నివాస భవనాలను వాణిజ్యానికి వాడితే చర్యలు.. హెచ్చరించిన సుప్రీంకోర్టు

దేశవ్యాప్తంగా నివాస అవసరాల కోసం కేటాయించిన భవనాలను, వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు మున్సిపల్ అధికారులను ఆదేశించింది. జస్టిస్ ఆహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఏ ప్రాంతాన్ని నివాస లేదా వాణిజ్య వినియోగానికి కేటాయించారో స్పష్టంగా నిర్దేశించని ప్రాంతాలను కూడా అధికారులు పరిశీలించాలని కోర్టు పేర్కొంది. అయితే ప్రస్తుతానికి అలాంటి ప్రాంతాలపై ఏ విధమైన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. చెన్నైలో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ అంశాన్ని దేశవ్యాప్తంగా పరిశీలించాలని నిర్ణయించింది.



బోడుప్పల్ యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ.

- అన్న ప్రసాదంతో భక్తులకు ఆనందం... బోడుప్పల్‌లో గణనాథుడికి ఘన సేవలు.

మేడిపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాతీర్పు):

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ చౌరస్తా వద్ద గణనాథుడు అంగరంగ వైభవంగా పూజలు అందుకుంటున్నాడు. ఈ సందర్భంగా యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని గణపయ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల కోసం సమగ్ర ఏర్పాట్లు చేసి, క్రమపద్ధతిలో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో సాగి, ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం గణనాథుని పూజలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, భక్తులకు సేవలందించడం తమ లక్ష్యమని తెలిపారు. సమాజ సేవే పరమావధిగా భావిస్తూ "అందరూ బాగుండాలి... అందులో మనముండాలి" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.మైసగాళ్ల శివ, చిన్నిగాళ్ల శ్రీకాంత్, ఎర్రమైసీగారి రాజు, దానగాళ్ల సురేష్, గడ్డం రాజు, పల్లెర్ల బాలకృష్ణ, చిన్నిగాళ్ల రజినీకాంత్, విష్ణు, శ్రీమదన్ తదితరులు పాల్గొన్నారు.అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

11వ ఆయుర్వేద దినోత్సవం ...



(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 22.

మంగళవారం 11 వ అయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్ శాఖ లక్ష్మీపూర్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం మరియు యోగ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి లో జరిగిన శిబిరం లో అధికంగా ప్రజలు పాల్గొని వైద్య ఆయుర్వేద సలహాలు తెలుసుకొని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆయుష్ వైద్యాధికారి ఏ. శ్రీదేవి ఫార్మసిస్ట్ పి.జలంధర్ , తిరుపతి పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా

- 24 గంటలు కంట్రోల్ రూమ్ సేవలు -- వీధుల్లో విద్యుత్ అధికారులు
- కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ ఐరెడ్డి విజేందర్ రెడ్డి

(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్ ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22

వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఐరెడ్డి విజేందర్ రెడ్డి తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలు, ప్రధాన ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో గుర్తించిన వివిధ నిమజ్జన కేంద్రాలు, ప్రధాన ఊరేగింపు మార్గాలకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. విద్యుత్ లైన్ల కిందుగా విగ్రహాలను తరలించే సమయంలో ఎలాంటి ప్రమాదాలు



జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆపరేషన్ ఇంజనీర్లను ఆదేశించినట్లు చెప్పారు. ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ సంబంధిత అడ్డంకులు ఉంటే వాటిని ముందుగానే తొలగించి, విగ్రహాల తరలింపు సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ సేవలు వినాయక నిమజ్జనం రోజున విద్యుత్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్: 8712488004 23-09-2026 ఉదయం 7:00 గంటల నుంచి 24-09-2026 సాయంత్రం 4:00 గంటల వరకు కంట్రోల్ రూమ్‌లో అధికారులు రౌండ్ ద క్లాక్ విధులు నిర్వహిస్తారని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 8712488004 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, నిర్వాహకులు, భక్తులు విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విజేందర్ రెడ్డి కోరారు. విగ్రహాలను విద్యుత్ లైన్లకు దూరంగా తరలిస్తూ, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుంది

- రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుంది
- సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి
- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 22

కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుందని,రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుందని, సెప్టెంబర్ 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్లు , వివిధ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, మండలం గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు పాల్గొన్నారు..



సోషల్ మీడియా పోస్టులపై నిఘా

- సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, సిరిసిల్ల, ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి హెచ్చరించారు సోషల్ మీడియా వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టడం,అసత్య ప్రచారాలు షేర్ చేయడం, ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ,అవసరమైతే హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలైన వాటిలో మతవిద్వేషాలు, ఇతరుల మనోభావాలకు సంబంధించి అసత్య ప్రచారాలు చేయడం, పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని,శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డిఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.



కండ్లపెల్లి గ్రామంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలలో శ్రీ కృష్ణష్టామి వేడుకలు

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 22

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని మండలంలోని కండ్లపెల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జనం రోజున గత 30, సంవత్సరాల నుండి వస్తున్న సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం భజన బృందం వారి అద్వర్యయం లో భజన పాటలు పాడుతూ నృత్యం చేస్తూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగుతుంది ఈ కార్యక్రమం లో శ్రీకృష్ణుడు మరియు గోపికల వేశాధారణలతో నృత్యాలు చేస్తూ తల్లిదండ్రులన మంత్రముగ్దలని చేశారు.. చిన్ని కృష్ణుని వేశాధారణలో ఉన్న విద్యార్థులు ఉత్సాహం గా ఉట్టి కొట్టడం తో సంస్కృసంప్రదాయాలు విద్యార్థుల కు నేర్పించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించడం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో కండ్లపెల్లి తుంగూర్ కోల్వాయి గ్రామాల భజన బృందం ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు గుర్తింపుతో గుండె వ్యాధులను నియంత్రించవచ్చు

యశోద ఆసుపత్రి వైద్యులు గురురాజ్ ప్రమోద్,

సిద్దిపేట , సెప్టెంబర్22 (ప్రజా తీర్పు)

ప్రస్తుత కాలంలో అనేక మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా గుండె సమస్యలను నియంత్రించవచ్చని సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు గురురాజ్ ప్రమోద్ తెలిపారు.ఈ రోజు సిద్దిపేటపట్టణం లోస్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పలు రకాల గుండె జబ్బులకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే ట్యావి)టీ ఏ వి ఐ విధానం ద్వారా చికిత్స అందించే అవకాశం ఉందన్నారు. సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అంజియోగ్రామ్, స్టెంటింగ్,బ వాల్వ్ రీప్లేస్‌మెంట్, బైపాస్ సర్జరీ వంటి చికిత్సల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రాంత ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ప్రతి మంగళవారం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గురురాజ్ ప్రమోద్ కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీధర్ రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ధర్మపురి కోర్టు జడ్జి వై. జానకి

(ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 22:

పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి వై. జానకి పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులను ప్రజలు వివిధ శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల్లో విపరీతంగా ఉపయోగిస్తున్నారని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం తో పాటు ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, జ్యూట్ బ్యాగులు వినియోగించేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా అందరికీ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నివారణ ఉద్యమ నేత, సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వై. జానకి చేతుల మీదుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు బండెల రమేష్, రామడుగు రాజేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్, అసిస్టెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, అలుక వినోద్, గూడ జితేందర్ రెడ్డి, కలమడుగు కీర్తి, కస్తూరి శరత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీబీ రోగుల ఆరోగ్యానికి పోషకాహార భరోసా

- దాతల సహకారంతో కిట్ల పంపిణీ

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు- తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 22

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలోని ఇద్దరు క్షయ వ్యాధిగ్రస్తులకు మంగళవారం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. చికిత్స పొందుతున్న టీబీ రోగులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో ఈ కిట్లను అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీరాణి చేతుల మీదుగా లబ్ధిదారులకు పోషకాహార కిట్లను అందించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యురాలు డాక్టర్ శిరీష ఈ కార్యక్రమానికి దాతగా సహకరించారు. బెల్లంపల్లి టీబీ యూనిట్ ఎస్టీఎస్ శశికాంత్, హెల్త్ విజిటర్ వెంకటేశం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సూచనలు, ఆదేశాల మేరకు టీబీ నిర్మూలన కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, తార, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చౌటపల్లి గణనాథుడి సన్నిధిలో ఆటల పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన సూరం రవీందర్‌రెడ్డి

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు- తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 22

తాండూర్ మండలంలోని చౌటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి హాజరై పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ప్రతిభను వెలికితీయడంతో పాటు ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్, వార్డు సభ్యుడు రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చీమల శంకర్, 'మన గణపతి--మన బాధ్యత' కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఇన్చార్జిగా నల్లుల సంగీత

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 22

- బిజెపి నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్చార్జిగా గా నియమితులైన న్యాయవాది నల్లుల సంగీత

బెల్లంపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది సంగీత బీజేపీ పార్టీ బలోపేతం కొరకు చేసిన కృషిని పార్టీ పెద్దలు గుర్తించి నిర్మల్ జిల్లా ఇంచార్జిగా నియమించి నందుకు బెల్లంపల్లి న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ కార్యక్రమంలో న్యాయవాదులు.. బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ మాసు. సుధాకర్, ఎండి జుబేర్,ట్రెజరర్ ఉట్ల కుమార్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మద్దిబోయిన శ్రీనివాస్,కందుల సందీప్, జాడి రాజేష్,ఉమారాణి, మమత,పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 22:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంగా రాజారాంపల్లి గ్రామానికి చెందిన క్యాతం శంకరమ్మ(58) గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితం పైన విరక్తి చెంది, మంగళవారం తన ఇంటి ఆవరణలో గల చేద బావిలో దూకి మృతి చెందింది. మృతురాలి తమ్ముడు గాజుల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, శవ పంచనామా చేసి , జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, శవాన్ని మృతురాలి కుటుంబీకులకు అందజేసినట్లు పేర్కొన్నారు. కాగా ఈ కేసు పై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

ఇల్లందు 22వ వార్డు వినోబాబా కాలనీలో ఘనంగా వినాయక అన్నదానం

(పానకంటి ఉపేందర్ రావు, ఇల్లందు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22



పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వినోబాబా కాలనీలో కొలువుదీరిన గణనాథుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వినోబాబా కాలనీ వినాయక కమిటీ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా ఈ భారీ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, పట్టణ సీఐ తాటిపాముల సురేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సందీప్ హాజరయ్యారు. ముందుగా వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. వారిని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, వినాయక ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం సీఐ సురేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలను అనుమతించిన శబ్ద పరిమితి మేరకు మాత్రమే వినియోగించాలని, ఎలాంటి రెచ్చగొట్టే పాటలు వేయరాదని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం ఉన్నందున విగ్రహాల ఎత్తు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, శోభాయాత్రలో యువకులు మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంతో కాలనీ మొత్తం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, చిన్నారులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఆలేటి కిరణ్ కుమార్, నాయని కృష్ణ, ఆలేటి చిన్ని, కొలపురి వేణు, బసిక కృష్ణ, తాండ్ర శీను, నాయని విక్రమ్, బాలకృష్ణ, బోయిన సందీప్, శేఖర్, వికాస్, అవినాష్ తో పాటు కాలనీ యూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం

- 19, 25వ వార్డుల్లో ఘనంగా జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 22.

జగిత్యాల: జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 19, 25వ వార్డుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. 19వ వార్డు కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.సీడీపీవో జయప్రద మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన బరువుతో ఎదిగేలా చేయవచ్చని వివరించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రంలో భోజనం చేసి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప రాణి, గ్రామ పెద్ద సామల రాజశేఖర్, వార్డు ఆఫీసర్, ఆశ కార్యకర్త, ఆర్‌పీలు, అంగన్వాడీ టీచర్లు మాధవి, కళ్యాణి తదితరులతో పాటు అధిక సంఖ్యలో తల్లులు, పిల్లలు, తండ్రులు పాల్గొన్నారు.




వడ్డెర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం...

శేరిలింగంపల్లి, సెప్టెంబరు 22 (ప్రజా తీర్పు)

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో వడ్డెర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదానంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిరుపేదలకు, వృద్ధులకు కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో వడ్డెర యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలి: డీఆర్వో పద్మావతి

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22



భద్రాది కొత్తగూడెం :జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న రోడ్డు ప్రమాదాలు, మృతి చెందిన వారు, గాయపడిన వారి వివరాలతో పాటు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. జనవరి 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు జిల్లాలో మొత్తం 370 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదాల్లో 176 మంది మృతి చెందగా, 23 మంది తీవ్రంగా, 344 మంది స్వల్పంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని డీఆర్వో పద్మావతి సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు జిల్లాలో 21 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. ఈ ప్రమాదాల్లో 12 మంది మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా, 12 మంది స్వల్పంగా గాయపడ్డారు. మరో 17 మంది ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ఇటీవలి కాలంలో ప్రమాదాల పరిస్థితిని పరిశీలించి, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్వో సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ రోడ్డు భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని ఆమె ఆదేశించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్, రిఫ్లెక్టర్లు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లపై ఉన్న ప్రమాదకర మలుపులు, కూడళ్లు, ఇతర సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఆర్వో పద్మావతి సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల సంఖ్యను, మృతి, గాయాల సంఖ్యను తగ్గించేలా చర్యలు చేపట్టాలని డీఆర్వో పద్మావతి పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకన్న బాబు, డీఆర్ఎం బాలాజీ, ఆర్‌అండ్‌బీ ఈఈ, డీఈఈ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, రవాణా శాఖ ఏఎంవీఐ, పోలీస్ సీఐ రాజు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

- శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి
- భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి ధర్మపురి, రాయపట్నం గోదావరి నది తీరం వద్ద ఏర్పాట్ల పరిశీలన
- భక్తి శ్రద్ధలతో ధర్మపురి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 22

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లోని గోదావరి నది, రాయపట్నం గోదావరి నది వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రేన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలోజగిత్యాల ఆర్డీవో మధు సూదన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి , డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ , తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా సీఎంపీఎఫ్ సమస్యలపై అవగాహన కార్యక్రమం

- ఇల్లందు సింగరేణి ఏరియాలో సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

(పొనకంటి ఉపేందర్ రావు, ఇల్లందు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 22

ఏరియాలో విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ (జఞీుశ్రీ వీఱఅవం ఽ్రతీశీజఱఅనవత్ ఖీబఱఅ) సమస్యలపై అవగాహన కల్పించేందుకు సీఎంపీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం ఇల్లందు ఏరియాను సందర్శించారు. సీఎంపీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీమతి సులోచన, ఎస్. శ్రీనివాసరావు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయానికి విచ్చేసి సీఎంపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలు, పరిష్కార మార్గాలపై వివరించారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్ సొమ్ము కార్మికుల హక్కుగా వారికి అందాల్సినదని, సీఎంపీఎఫ్‌కు సంబంధించి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు సీఎంపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిశీలించి 35 రోజుల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ ప్రయోజనాలు సక్రమంగా అందేలా అవగాహన కల్పించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు సీఎంపీఎఫ్ చందాలు, కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. కార్మికులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారం, డీజీయం ఐడీ ప్రభాకర్ రావు, డీజీయం. నాగలక్ష్మి, ప్రణతి, సీనియర్ పి.ఓ జి. సుధాకర్, అకౌంటు ఆఫీసర్ జగదీశ్, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కంటి ఆస్పత్రిలో మొక్కలు నాటిన లైన్స్ క్లబ్ సభ్యులు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 22)

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో మెగా ఎన్విరాన్మెంట్ సర్వీస్ వీక్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మాడెకర్ ఉదార కంటి ఆసుపత్రిలో లయన్స్ జిల్లా గవర్నర్ మోర భద్రేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా రేకుర్తి కంటి ఆసుపత్రి ఆవరణలో 300 మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఏటి ఏరియా లీడర్ ఆవుల గోపాల్ రావు , మల్టిపుల్ డిస్ట్రిక్ట్ జిఎస్టి కో ఆర్డినేటర్ తీగల మోహన్ రావు , మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ సింహరాజు కోదండరాములు , అతిథిగా జిల్లా అటవీ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఏటి ఏరియా లీడర్ గోపాల్ రావు మాట్లాడుతూ లయనిజం అంటే కేవలం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా ప్రపంచంలో మానవ మనుగడ ఉండాలంటే ప్రతి ఒక్కరూ చెట్టును నాటి, ఆ చెట్టును పెంచి రానున్న యువతరానికి కానుకగా అందజేయాలని కోరారు. జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరపున చెట్లు నాటడం పట్ల హర్షం వ్యక్తం చేసి సభ్యులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న వారం రోజులు మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని సంరక్షించడం అభినందనీయమని, ఎల్లవేళలా అటవీ శాఖ అధికారులందరూ లయన్స్ క్లబ్ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉదారి చంద్రమోహన్ ప్రకాష్ హోల్లా చిదుర సురేష్, కొండా వేణు మూర్తి అనంతుల శివప్రసాద్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి డాక్టర్ విజయ కోల అన్నారెడ్డి వల్లాల క్రిష్ణహరి రేకులపల్లి శశాంక ఇసుగుర్తి రమేష్ అరికెళ్ల రాజయ్య, గుండోజు లక్ష్మయ్య దామోదర్ జిల్లా క్యాబినెట్ సభ్యులు రీజియన్ చైర్మన్లు జోన్ చైర్మన్లు వివిధ లయన్స్ క్లబ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలి

- సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్
- ఎల్లమ్మ చెరువు వద్ద నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించిన సీపీ

హుస్నాబాద్ సెప్టెంబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు

వినాయక నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. సిద్దిపేట జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో, అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 3000 లకు పైగా వినాయక విగ్రహాలు ప్రతిష్టించగా, నిమజ్జన బందోబస్తు పరిశీలనలో భాగంగా మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాన్ని సీపీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని మౌలిక వసతులు, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. శోభాయాత్ర సమయంలో పట్టణంలో రద్దీ ఏర్పడకుండా, వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందంను ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు వాలంటీర్లు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఎలాంటి డీజే శబ్దాలు లేకుండా, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో ఎలాంటి వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అనుచిత పోస్టులను ప్రచారం చేయవద్దని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు. కాగా భక్తులకు, ఉత్సవ కమిటీలకు సీపీ ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని, ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిలోకి దిగకూడదు అన్నారు.నిమజ్జన శోభాయాత్రలో ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించరాదని, విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణ పాటించాలని,మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం కానీ, వాహనాలు నడపడం కానీ చేయవద్దని కోరారు. గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలవాలని సీపీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే సిద్దిపేట పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. అనంతరం సీపీ హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో నిర్మితమవుతున్న గ్లాస్ బ్రిడ్జిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సదానందం ,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, హుస్నాబాద్ సీఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



బీజేపీ పోరాటం వల్లే చింతకుంట కెనాల్‌కు నీరు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ సెప్టెంబర్ 22)




కరీంనగర్‌లోని చింతకుంట కెనాల్ వద్ద వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం కోసం ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ శ్రేణులు, హిందూ సంఘాలు చేపట్టిన ధర్నా పోరాటం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి నీటిని విడుదల చేసిందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్ స్పష్టం చేశారు. కొత్తపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో ఏళ్లుగా జరుగుతున్న వినాయక నిమజ్జన ప్రాంతమైన చింతకుంటను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్లతో కలిసి సందర్శించి, నీటిని విడుదల చేయాలని అధికారులను కోరారని గుర్తుచేశారు. నిమజ్జనానికి కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు నీరు విడుదల చేయకపోవడాన్ని తప్పుపడుతూ, హిందూ సంఘాలు, బీజేపీ కార్యకర్తలు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారన్నారు. ఈ ప్రజా పోరాట ఫలితంగానే ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని తెలిపారు. బీజేపీ సాధించిన ఈ విజయానికి వస్తున్న మైలేజీని ఓర్వలేకనే స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు "మా వల్లనే జరిగిందని" గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు హిందువుల పండుగలను చిన్నచూపు చూశాయని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ కార్పొరేషన్ మేయర్ బాధ్యతలు చేపట్టాక రెట్టింపు నిధులతో, మరింత ఉత్సాహంతో ఉత్సవ ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లప్పుడూ హిందువులకు అండగా నిలిచేది బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరు హరీష్, కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస నాయక్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, జిల్లా నాయకులు జిట్టవేణి రేణు, శ్రీనివాస్ నాయక్, బుస అనిల్ కుమార్, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట ఐసీడీఎస్ కార్యాలయంలో అక్రమాల పర్వం

- విధులు గాలికి, మస్టర్లకు నీళ్ళు!

నర్సంపేట రూరల్, సెప్టెంబర్22, ప్రజా తీర్పు ప్రతినిధి:



స్థానిక సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (×జఐూ) నర్సంపేట ప్రాజెక్ట్ కార్యాలయం తీరుపై స్థానిక ప్రజలు, లబ్ధిదారులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసున్నారు. కార్యాలయంలో అధికారుల గైర్హాజరు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం మరియు నిధుల అక్రమాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫీల్డ్ పర్యటనల పేరిట విధులకు గైర్హాజరు: అధికారులు, సిబ్బంది కార్యాలయంలో కనిపించకపోవడం సాధారణ విషయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ఫీల్డ్ విజిట్" (రైటింగ్/పర్యటన) పేరిట బయటకు వెళ్తున్నామని చెప్పే అధికారులు, అసలు ఏ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్నారో, ఎక్కడ ఉంటున్నారో ఎవరికీ స్పష్టత లేదు. రోజువారీ విధులను పక్కనబెట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలువెల్లువెత్తుతున్నాయి.

మస్టర్ రోల్స్, మూవ్ మెంట్ రిజిస్టర్ల గోల్‌మాల్:

కార్యాలయంలో ఉద్యోగుల హాజరును తెలిపే మస్టర్ రోల్ (వీబర్‌వతీ =శీశ్రీశ్రీ) నమోదు సరిగా జరగడం లేదని తెలుస్తోంది. అలాగే అధికారులు కార్యాలయం వదిలి వెళ్లేటప్పుడు నమోదు చేయాల్సిన 'ఉమెన్ బుక్' (వీశీజవఎవత్ =వస్త్రఱర్‌వతీ / ఉమెన్/మూవ్‌మెంట్ బుక్) అస్సలు రాయడం లేదని సమాచారం. ఎవరు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో నమోదు చేయకుండా రికార్డులను పక్కన పడేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

శకలమైన జీపు సంగతేంటి? ఇంధన నిధుల దుర్వినియోగం

కార్యాలయానికి కేటాయించిన ప్రభుత్వ వాహనం (జీపు) వినియోగంపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాహనం ఎక్కడ తిరుగుతోంది? దానికి కేటాయిస్తున్న ఇంధనం (ఫ్యూయల్) ఖర్చులు నిజంగానే అధికారిక పర్యటనలకు వాడుతున్నారా లేక కాగితాలకే పరిమితం చేసి బిల్లులు స్వాహా చేస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సమాచార హక్కు చట్టానికి తూట్లు

పేపర్లతో గోడలు క్లోజ్

సమాచార హక్కు చట్టం (=×) ప్రకారం కార్యాలయంలోని ముఖ్యమైన బోర్డులు, సమాచారం, ఉద్యోగుల వివరాలు ప్రజలకు స్పష్టంగా కనిపించాలి. కానీ కార్యాలయంలోని సమాచార బోర్డులు, రికార్డులు కనిపించకుండా కాగితాలు, పేపర్లు అతికించి మూసివేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఏ సమాచారం బయటకు రాకుండా దాచేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారా అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

?ప్రజల డిమాండ్: మహిళలు, చిన్న పిల్లల సంక్షేమం కోసం ఉద్దేశించిన ఐసీడీఎస్ కార్యాలయం ఇలా నిర్లక్ష్యానికి నిలయంగా మారడంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని నర్సంపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి స్పందించి, హాజరు రికార్డులు, మూవ్‌మెంట్ రిజిస్టర్లు, వాహన రికార్డులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నర్సంపేటలో ప్రధానమంత్రి స్వయం ఉపాధి, చిన్న తరహా పరిశ్రమల పథకాలపై అవగాహన సదస్సు

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 22, ప్రజా తీర్పు ప్రతినిధి:

స్థానిక యువ పరివర్తన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణాలయంలో స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వ స్వయం ఉపాధి, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల పథకాలపై మంగళవారం రోజున ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల సంస్థ, నర్సంపేట యువ పరివర్తన్ నిర్వహణ అధికారి సతీష్ అడ్డ ఆధ్వర్యంలో 'ర్యాంప్' ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి బ్లూమ్/ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం, ఉద్యమ్ నమోదు ప్రక్రియ మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను అభ్యర్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాపార అభివృద్ధి విభాగాధికారి శ్రీలత, సహాయ నిర్వహణ అధికారి సందీప్ కుమార్ హాజరై, కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకాల ప్రయోజనాలు మరియు దరఖాస్తు చేసుకునే విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – స్వయం ఉపాధి వైపు అడుగులు వేసే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి కావలసిన అర్హతలు, రాయితీ వివరాలు, బ్యాంకు రుణాల ప్రక్రియతో పాటు వ్యాపార గుర్తింపు కోసం నమోదు చేసుకోవడం ఎంత కీలకమో వివరించారు. అలాగే, ఆహార శుద్ధి రంగంలోకి ప్రవేశించాలనుకునే ఔత్సాహికులకు ప్రత్యేక పథకం ద్వారా లభించే అవకాశాలను ప్రస్తావించారు. ఈ అవగాహన సదస్సులో యువ పరివర్తన ఉద్యోగ నియామకాల సమన్వయకర్త బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సమీకరణకర్త అజయ్, శిక్షకులు ప్రియాంక, మహేష్, అఖిల, రజిని, శ్రీవాణి మరియు శిక్షణ పొందుతున్న పురుషులు, మహిళా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వడ్రంగి, కుట్టు పని, రంగులు వేసే పని వంటి రంగాల్లో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా స్థిరపడటానికి ఈ సమావేశం ఎంతగానో దోహదపడుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు.

వినాయక మండపం వద్ద అన్నదాన మహోత్సవం...

- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులు...
- మోదుగుల గూడెం ఎర్రగడ్డ కాలనీలో అన్నదానం...

కురవి సెప్టెంబర్ 22(ప్రజా తీర్పు విలేఖరి)



కురవి మండలం లోని మోదుగుల గూడెం గ్రామంలో ఎర్రగడ్డ కాలనీలో జరిగిన వినాయక పూజలు చేసి,భక్తి పారవశ్యంతో భక్తులు మునిగి తేలుతూ, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు,గ్రామస్థులు, యువకులు,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో వినాయక నిమజ్జనానికి డీజేలు వద్దు..

పోలీసులకు మహిళా సామాజిక కార్యకర్తల వినతి..

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)సెప్టెంబర్ 22



జగిత్యాల పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పట్టణ పోలీసులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో మహిళా సామాజిక కార్యకర్తలు పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో డీజేలకు అనుమతి ఇవ్వొద్దని, వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టౌన్ సీఐ కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీజే సౌండ్‌ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ముఖ్యంగా హిందూ బంధువులందరూ పోలీస్ శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.



మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్‌లో జూట్ బ్యాగుల పంపిణీ

శేరిలింగంపల్లి, సెప్టెంబరు 22 (ప్రజా తీర్పు)

మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ స్థానిక వ్యాపారులకు, ప్రజలకు జూట్ (జనపనార) బ్యాగులను పంపిణీ చేశారు.ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలనే సంకల్పంతో ఈ పర్యావరణహిత ప్రత్యామ్నాయ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవడానికి వందల ఏళ్లు పడుతుందని, ఇది భూగర్భ జలాలు, పర్యావరణం మరియు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్య జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానివేసి, పర్యావరణ అనుకూలమైన జూట్ మరియు గుడ్డ సంచులను వాడే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ వ్యాపారులు కూడా వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నాగులు గౌడ్ ,లక్ష్మణ్, గణేష్ ,శివబాషురాము, వేణుగోపాల్ రెడ్డి పవన్ యాదవ్ ,కృష్ణ, పాల్గొన్నారు.



వాసవీ మాత ఆలయంలో ఘనంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

(వినోద్, ప్రజా తీర్పు,మల్కాజిగిరి) సెప్టెంబర్ 22 :

మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రతిరోజూ సుందరకాండ పారాయణం నిర్వహిస్తూ భక్తులను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

అంగన్వాడీ టీచర్ గుండె పోటు తో మృతి...

- అరణ్య రోదనల మధ్య కుటుంబ సభ్యులు...
- విషయం తెలుసుకున్న వెంటనే వచ్చిన మాజీ ఎమ్మెల్యే డి యస్ రెడ్యా నాయక్...

కురవి సెప్టెంబర్ 22 (ప్రజా తీర్పు విలేఖరి)



కురవి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ టీచర్ బండారి. ఉమామహేశ్వరి గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న వెంటనే వారి నివాస స్థలానికి చేరుకుని ఉమామహేశ్వరి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీ.ఎస్. రెడ్యానాయక్, మరియు కురవి బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సీ ఎచ్ కిట్ పోర్టల్ లో వివరాల నవీకరణ, పర్యవేక్షణ మరియు డేటా నాణ్యతపై సమీక్ష సమావేశం

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. ఆనంద్

(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్)సెప్టెంబర్ 22 :-



మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. ఆనంద్ ఆధ్వర్యంలో ఎం సీ ఎచ్ కిట్ పోర్టల్ లో వివరాల నవీకరణ, పర్యవేక్షణ మరియు డేటా నాణ్యతపై సమీక్ష సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు చెందిన డి ఈ ఓ లు/ఏ సి సి లు మరియు సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. కె. ఆనంద్ మాట్లాడుతూ ఎం సీ ఎచ్ కిట్ పోర్టల్లో గర్భిణీ స్త్రీలకు సంబంధించిన మాతృ ఆరోగ్య పరామితులు, ప్రసవానికి సంబంధించిన వివరాలు, శిశు ఆరోగ్య సూచికలు తదితర సమాచారాన్ని ఎటువంటి జాప్యం లేకుండా, పూర్తిగా మరియు ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో సేకరించిన సమాచారాన్ని సంబంధిత రికార్డులతో సరిచూసుకుని పోర్టల్‌లో సరైన విధంగా అప్‌డేట్ చేయాలని తెలిపారు. పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న వివరాలను వెంటనే పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే నమోదు చేసిన సమాచారంలో తప్పులు లేదా అసంపూర్ణ వివరాలు ఉంటే వాటిని పరిశీలించి సరిచేయాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎం సీ ఎచ్ కిట్ పోర్టల్ డేటా ఎంట్రీని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట సిబ్బందికి మార్గదర్శకత్వం అందించాలని డి ఈ ఓ లు/ఏ సి సి లు మరియు సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఎం సీ ఎచ్ కిట్ పోర్టల్ లో నమోదయ్యే సమాచారం మాతృ, శిశు ఆరోగ్య సేవల పర్యవేక్షణకు కీలకమైనదని, భవిష్యత్ సమీక్షలు మరియు ఉన్నతాధికారుల పరిశీలనకు ఈ డేటా ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల డేటా నాణ్యత, సమగ్రత మరియు సమయానుకూల నవీకరణలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు.

గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల సూచనలు విధిగా పాటించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ సెప్టెంబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు

గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు విధిగా పాటించి నిమజ్జనం సజావుగా సాగేటట్లు చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై సెప్టెంబర్ 23న నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీటి వసతి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రివేళల్లో కూడా నిమజ్జన కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున తగినంత లైటింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని



అధికారులకు మంత్రి సూచించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



గణేష్ మండ పాలను సందర్శించిన డి.ఎస్.పి బుగ్గ కృష్ణమూర్తి శర్మ

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 (ప్రజాతీర్పు)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి డి ఎస్పి చేతుల మీదుగా50 కేజీల బియ్యాన్ని వితరణ చేయించారు, ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన వారిని ఉద్దేశించి డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన సూచించారు, ఈ సందర్భంగా యూత్ సభ్యులు వినాయకున్ని దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా డిఎస్పి నాగేంద్ర చారి తో పాటు సిఐ ఓ వెంకటేష్ ఎస్సై రమేష్ ను శాలువలతో సత్కరించారు, మండల కేంద్రంలోని ఈగల్ యూత్ వారు ప్రతిష్టించిన వినాయకున్ని శ్రీ గాయత్రి స్వర్ణకారుల సంఘం వారు ఏర్పాటుచేసిన వినాయకున్ని,దోస్తు , యూత్ నిర్వాహకులతో సమావేశమై నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.డిఎస్పి తో పాటు సిఐ వెంకటేష్ , ఎస్ఐ రమేష్ దర్శించుకోగా గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



వేములవాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో చోరీ

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 22

వేములవాడలోని రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చోరీ జరిగింది. సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలోకి చొరబడి ఫ్యాను, కేబుల్ వైరును ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం విధులకు వచ్చిన మహిళా సిబ్బంది కార్యాలయాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో వస్తువులు కనిపించకపోవడంతో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించడం జరిగింది. అసలు కార్యాలయంలోకి దుండగులు ఎలా ప్రవేశించారు..? చోరీకి పాల్పడింది ఎవరు..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

గంధమాల అజయ్ ఆచూకీ తక్షణమే కనుగొనాలి

- ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ

(వినోద్, ప్రజా తీర్పు,కిసర, మేడ్చల్ జిల్లా) సెప్టెంబర్ 22



కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గంధమాల అజయ్ కనిపించకుండా దాదాపు 20 రోజులు గడుస్తున్నప్పటికీ అతని ఆచూకీ తెలియకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయం. కుమారుడి కోసం రోజూ ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల మానసిక వేదనను అధికారులు మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని, అజయ్ ఆచూకీని తక్షణమే కనుగొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఈ విషయం కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ఎంఆర్పీఎస్ దృష్టికి రాగానే కీసర మండల కమిటీ నాయకత్వాన్ని అప్రమత్తం చేసి, అజయ్ తల్లిదండ్రులను కలిసి వారి వాదనను, జరిగిన పరిణామాలను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా సంబంధిత పోలీసు అధికారులతో కూడా మాట్లాడి కేసు పురోగతిపై వివరాలు సేకరించాం. ఇరువైపులా సమాచారం తెలుసుకున్న అనంతరం, ఈ కేసులో అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు అవసరమని ఎంఆర్పీఎస్ భావిస్తోంది. దర్యాప్తులో ఏవైనా ఆలస్యాలు లేదా ఆటంకాలు ఉంటే వాటిని తొలగించి, కుటుంబ సభ్యులకు కేసు పురోగతిపై స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉంది. అజయ్ స్వచ్ఛందంగా ఇంటి నుంచి దూరంగా ఉంటున్నాడా, ఎవరైనా ప్రభావితం చేశారా, ఇతర ఏవైనా కారణాలు ఉన్నాయా అనే ప్రతి కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేయాలి. ఒకవేళ అతడు ఉద్దేశపూర్వకంగా ఇంటికి దూరంగా ఉంటున్నట్లు తేలితే, కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన అంశంపై చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం అధికారులకు ఉంది. కానీ ఏ పరిస్థితిలోనైనా, ముందుగా అతని ఆచూకీని కనుగొని తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి అని పంగ ప్రణయ్ మాదిగ అన్నారు ఈ విషయాన్ని సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ ఇప్పటికే సీపీ డీసీపీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీపీ, డీసీపీ స్పందించి ప్రత్యేకంగా అధికారులను నియమించి మిస్సింగ్ కేసును వేగవంతంగా పరిశీలించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా కేసులో కొంత పురోగతి కనిపిస్తున్నదని మేము భావిస్తున్నాం. అదే వేగంతో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, గంధమాల అజయ్ ఆచూకీని త్వరగా కనుగొని కుటుంబానికి అప్పగించాలని ఎంఆర్పీఎస్ విజ్ఞప్తి చేస్తోంది. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బాధిత కుటుంబానికి ఎంఆర్పీఎస్ అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాసు కీసర మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బకని కుమార్ మాదిగ మండల ఇంచార్జ్ బుడిగే జగన్ మాదిగ గ్రామ శాఖ అధ్యక్షులు విజయ మాదిగ పాల్గొన్నారు.



క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ సెప్టెంబర్22 రవీందర్ ప్రజా తీర్పు

క్రీడల్లో రాణించడం ద్వారా క్రీడాకారులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌లో గత పది రోజులుగా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టును మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.ఈ నెల 26వ తేదీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు హుస్నాబాద్‌లో గత పది రోజులుగా ప్రత్యేక శిక్షణ పొందుతోంది.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి, క్రీడాకారులకు జట్టు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను త్వరగా సాధించేందుకు క్రీడా ప్రతిభ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు.సిద్దిపేట జిల్లా జట్టు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.



మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట సెప్టెంబర్ 22 ప్రజా తీర్పు ప్రతినిధి

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు మంగళవారం నాడు నర్సంపేట మున్సిపల్ 26 వార్డులో నిర్వహించిన మహా అన్నదాన అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానించిన వినాయక ఉత్సవ కమిటీ, గణనాధుని దర్శించుకుని పూజలను నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట చైర్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాంటిసోరీస్ స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ ఇస్లావత్ రమాగోపి నాయక్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, ములుకల తరుణ్, 25వ వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, చెన్నాబోయిన సాయి శ్రావణ్ దాస్, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, సబ్బని శివ, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..



వస్తే వరుసగా మూడు బస్సులు ...

- లేకుంటే గంట వరకు కూడా రావు...
- ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న వైనం...
- ప్రతి రోజూ ఇదే తంతు...

కురవి సెప్టెంబర్ 22(ప్రజా తీర్పు విలేఖరి)

మహబూబాబాద్ నుంచి ఖమ్మం వెళ్లు టి ఎస్ ఆర్ టి సి బస్సులు మహబూబాబాద్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరిన బస్సులు కురవి దాటిన తర్వాత ఒకదాని వెనుక ఒకటి వెళ్ళుతుండటం గమనార్హం.ప్రయాణీకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇలా అయితే ఎలా ప్రయాణం చెయ్యాలి అని ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు.ఆర్ టి సి బస్సులో ప్రయాణం అంటే జంకుతున్నారు.చూసి చూసి ప్రయాణీకులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇకనైన డిపో మేనేజర్ కు బస్సులను టైం కు నడిపియ్యాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



కీ.శే. ఊడ్గుల సత్య నారాయణ గౌడ్‌కు కత్తి వెంకట్ స్వామి గౌడ్ నివాళులు

నర్సంపేట సెప్టెంబర్ 22 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట డివిజన్ లోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినిమా దర్శకుడు ఊడుగుల వేణు గౌడ్ పెద్దన్న,వరంగల్ జిల్లా గోపా మాజీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఊడుగులసత్యనారాయణ గౌడ్ ఇటీవల అకాల మరణం పొందడం జరిగింది.విషయం తెలిసిన ఎఐసీసీ నేషనల్ కో -ఆర్డినేటర్ టిఎల్ఎఫ్ చైర్మన్ ప్రొ. కత్తి వెంకట్ స్వామి గౌడ్ సత్య నారాయణ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సత్య నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్ధన్ గౌడ్,తాళ్లపెల్లి రామస్వామి గౌడ్, ఊడ్గుల చాణక్య గౌడ్, గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సీజన్‌లో విమాన చార్జీలపై పరిమితి విధించం

రానున్న పండుగ సీజన్‌లో విమాన చార్జీలపై ప్రభుత్వం పరిమితి విధించబోదని, అయితే ధరలను సహేతుకంగా ఉంచాలని విమానయాన సంస్థలకు సూచిస్తుందని పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు మంగళవారం తెలిపారు. పెరిగిన ఇంధన ధరల కారణంగా విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులు కూడా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. విమానయాన సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారితో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తుంటామని ఆయన తెలిపారు. ముఖ్యంగా పండుగ సీజన్ వంటి కీలక సమయాల్లో ప్రయాణించాలనుకునే వారికి ప్రయోజనం చేకూరేలా విమాన టికెట్ల ధరలను సహేతుకమైన స్థాయిలోనే ఉంచాలని వారికి కచ్చితంగా తాము సూచిస్తుంటామని ఆయన అన్నారు. ఈ సంవత్సరం విమాన చార్జీలు రెండు విభిన్నమైన ధోరణులను అనుసరించాయి.

గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట సెప్టెంబర్ 22 ప్రజా తీర్పు ప్రతినిధి

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డుకు చెందిన శివనగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ని ఆహ్వానించడం జరిగింది.. నర్సంపేట శివనగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్, పీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం చైర్ పర్సన్ పీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ని శాలువాలతో సత్కరించిన శివ నగర్ యూత్ క్లబ్ సభ్యులు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కౌన్సిలర్ మాదాసి రవి, నర్సంపేట



నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవి కుమార్, కోల. చరణ్ గౌడ్, పెద్దపెల్లి శ్రీనివాస్, ఉప్పుల షాలోమ్, శివ నగర్ యూత్ సభ్యులు మేడబోయిన కుమార్, కొత్తగట్టు ప్రశాంత్, కుక్కల శ్రీనివాస్, కొత్తగట్టు కుమార్, మానగాని వెంకన్న, నాడెం సంతోష్, కాగితపు విష్ణు, కొత్తగట్టు శివ, కంకి రాకేష్, మండల గణేష్, కొత్తగట్టు సాయిరాజు, ఉగ సాయిచరణ్, నీరటి శివ, మండల సాయికృష్ణ, మండల గణేష్ రాజు, బండి రాహుల్, బండి సన్నీ, దాత్రిక్, తదితరులు పాల్గొన్నారు

మిల్లర్లపై దాడులను నిలిపివేసి ప్రభుత్వం చర్చలు జరపాలి

- రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు
- రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 22



సూర్యాపేట: రైస్ మిల్లర్ల పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ఫోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపివేసి మిల్లర్లతో ప్రభుత్వం జరిపి చర్చలు పరిష్కరించాలని రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు, కార్యదర్శి నరసింహ రావు డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద మంగళవారం నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. సీఎంఆర్ ఒప్పందాన్ని ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని, టెస్ట్ మిల్లింగ్ ద్వారా అవుట్ బర్న్ రేషియోను ఖరీఫ్, రబీ పంటలకు వేరువేరుగా నిర్ధారించి క్వింటాల్ ధాన్యానికి బిల్లింగ్ చార్జీని 150 కు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2014 నుంచి రావాల్సిన సివిల్ సప్లై మిల్లింగ్ ట్రాన్స్పోర్ట్ డ్రై యేజ్ చార్జీలను చెల్లించి, 25% పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని కోరారు. 2022, 23 రబీ టెండర్ ధాన్యం ధర న్యాయబద్ధంగా నిర్ణయించి రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ సంస్థలు గా గుర్తించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సరఫరా చేసి ధాన్యం నాణ్యతకు అనుగుణంగా బియ్యం రేషియోను నిర్ధారించాలని తెలిపారు. ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయి డిఫాల్ట్ అయిన మిల్లర్లకు లెక్కలు పూర్తిగా తేల్చి బకాయిలు నాలుగు విడతలుగా చెల్లించాలని, ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్ గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్డ్ రైస్ గా స్వీకరించి ఎఫ్ సిఐ కఠినమైన నిబంధనలను సడలించి రైస్ మిల్లర్ల 13 డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రా రైస్ మిల్లెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి వంగవీటి నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బచ్చు ఉపేందర్, చౌగాని భిక్షపతి, గౌరవ సలహాదారులు కాసాని వెంకటేశ్వర్లు, వజ్ర రైస్ మిల్ నిర్వాహకులు వట్టె జానయ్య యాదవ్, మల్లారెడ్డి, మధు, మురళి, తదితరులు పాల్గొన్నారు.



చెంచల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

ఏఐసీసీ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 22

పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ కీ. శే. చెంచల శ్రీనివాస్ గారి మృతి పార్టీకి తీరని లోటని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది గారు అన్నారు. కీ.శే.చెంచల శ్రీనివాస్ గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ కార్యకర్తగా, మాజీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్గా, కౌన్సిలర్గా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి, కుటుంబ సభ్యులకు, అభిమానులకు తీరని లోటని విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

మన బంగారం

పసిడి కాంతులు పంచిన మహిళల క్రికెట్ జట్టు



హర్మన్ప్రీత్ కౌర్ సేన సత్తాచాటడంతో ఆసియా క్రీడల తాజా ఎడిషన్లో భారత్ స్వర్ణ కాంక్ష తీరింది. తొలి రెండ్రోజుల పాటు షూటర్లు రజత మెరుపులు మెరిపించగా.. ఒకరిద్దరు పసిడికి చేరువగా వచ్చినా దక్కని బంగారం.. అమ్మాయిల ఆటకు ఫిదా అయి వారి చెంతకు చేరింది. రెండు రోజులూ పతక గురి పెట్టిన షూటర్లకు మూడో రోజు నిరాశే ఎదురైంది. వుషూతో పాటు బ్యాడ్మింటన్లో అబ్బాయిల జట్టు సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకోగా అమ్మాయిలు క్వార్టర్స్లోనే నిష్క్రమించారు. హాకీలో భారత జైత్రయాత్ర కొనసాగుతుండగా టేబుల్ టెన్నిస్ జట్ల కథ క్వార్టర్స్లోనే ముగిసింది.



జపాన్ భయపెట్టినా భారత్దే విజయం ఆసియా క్రీడల్లో మెన్స్ క్రికెట్ పోటీల ఆరంభానికి ముందు వరల్డ్ చాంపియన్ టీమిండియాను పసికూన జపాన్ భయపెట్టింది. స్నేహపూర్వక పోటీ కాస్తా నరాలు తెగే ఉత్కంఠ నడుమ ముగిసింది. ఇరుజట్ల మధ్య మంగళవారం జరిగిన పోరులో ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ సేనను ఓడించినంత పనిచేసినా అనుభవలేమితో పరాభవం వైపు నిలిచింది. వర్షం కారణంగా ఐదు ఓవర్లు మాత్రమే సాధ్యమైన ఆటలో మెన్ ఇన్ బ్లూ నిర్దేశించిన 33 పరుగుల ఛేదనలో జపాన్ 30/3 చేసి పోరాడి ఓడింది.

జపాన్ భయపెట్టినా భారత్దే విజయం

సనా:ఆసియా క్రీడల్లో మెన్స్ క్రికెట్ పోటీల ఆరంభానికి ముందు వరల్డ్ చాంపియన్ టీమిండియాను పసికూన జపాన్ భయపెట్టింది. స్నేహపూర్వక పోటీ కాస్తా నరాలు తెగే ఉత్కంఠ నడుమ ముగిసింది. ఇరుజట్ల మధ్య మంగళవారం జరిగిన పోరులో ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ సేనను ఓడించినంత పనిచేసినా అనుభవలేమితో పరాభవం వైపు నిలిచింది. వర్షం కారణంగా ఐదు ఓవర్లు మాత్రమే సాధ్యమైన ఆటలో మెన్ ఇన్ బ్లూ నిర్దేశించిన 33 పరుగుల ఛేదనలో జపాన్ 30/3 చేసి పోరాడి ఓడింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్కు వచ్చిన టీమిండియా 5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 32 పరుగులే చేయగల్గింది. టాప్-3 బ్యాటర్లు, ప్రపంచ టీ20 ర్యాంకింగ్స్లో 1, 2వ స్థానాల్లో ఉన్న ఇషాన్ కిషన్ (3) విఫలమవగా అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు. సంజూ శాంసన్ (9)దీ అదే కథ. కానీ కెప్టెన్ శ్రేయస్ (12 బంతుల్లో 16, 1 ఫోర్) రెండంకెల స్కోరు చేశాడు. భారత ఇన్నింగ్స్లో రెండంటే రెండే ఫోర్లు నమోదయ్యాయి. స్వల్ప ఛేదనలో జపాన్.. వాషింగ్టన్ (2/13), అక్షర్ పటేల్ (0/7) స్పిన్ మాయతో 30/3కే పరిమితమైంది. జపాన్ సారథి కెండెల్ కడోవాకి (12), బెంజిమిన్ (9) గెలుపు కోసం పోరాడినా సఫలం కాలేకపోయారు. 1 టీ20ల్లో భారత్కు ఇది 200వ విజయం. 2006లో సౌతాఫ్రికాపై మొదటి విజయం నమోదుచేసిన మెన్ ఇన్ బ్లూ.. ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది.



కొత్త బంగారు లోకం జోడీ మరోసారి సందడి.. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జంటగా నయా మూవీ

'కొత్త బంగారు లోకం' సినిమాతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జోడీ మరోసారి తెరపై సందడి చేయబోతోంది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి నటిస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అంతేకాదు, శ్వేతా బసు ప్రసాద్ ఈ చిత్రంతో తెలుగు సినిమాకు రీఎంట్రీ ఇస్తుండటం మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త బంగారు లోకం జోడీ మరోసారి సందడి.. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జంటగా నయా మూవీ టాలీవుడ్లో కొన్ని జోడీలు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేకమైన ముద్ర వేస్తాయి. అలాంటి జోడీల్లో వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జోడీ కూడా ఒకటి. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది.



బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఒకే ఒక్క హిట్.. దెబ్బకు కనిపించకుండాపోయిన బ్యూటీ

సినిమా ఇండస్ట్రీలో వారసత్వంగా వచ్చే అవకాశాలు కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతోమంది స్టార్ హీరోలు, హీరోయిన్ల కుటుంబాలకు చెందిన నటీనటులు వెండితెరపై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కొందరు వరుస విజయాలతో స్టార్డమ్ అందుకుంటే.. మరికొందరు కొద్దికాలానికే ఇండస్ట్రీకి దూరమయ్యారు. అలాంటి వారిలో ఒకరే నిషా అగర్వాల్. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్గా నిలదొక్కుకోవడం అంత సులభమైన విషయం కాదు. వరుస అవకాశాలు అందుకోవడంతో పాటు.. వచ్చిన ప్రతి సినిమాతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలి. కొందరు హీరోయిన్లు వరుస విజయాలతో స్టార్డమ్ అందుకుంటే.. మరికొందరు తక్కువ సినిమాలతోనే తమకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ను ఏర్పరుచుకుంటారు.



శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవస్థానంలో సత్యనారాయణ వ్రతం వ్రతం

(కుమారస్వామి ప్రజాతీర్పూర్ జగిత్యాల రూరల్)సెప్టెంబర్ 22

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రసిద్ధి దేవాలయం శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానంలో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మంగళవారం ఏకాదశి సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ వ్రతం ఆలయ అర్చకులు తిరునహరి సత్యనారాయణ చే నిర్వహించారు. ఏకాదశి కావడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు శ్రీ సిద్ధి వినాయకుని మరియు కళ్యాణ రామచంద్ర స్వామిని భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలను శ్రీ కళ్యాణ రామ చంద్ర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నాము ఈ సంవత్సరం ప్రత్యేకంగా భక్తులకు సత్యనారాయణ వ్రతం మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము. భక్తులు దాదాపు 400 పై వచ్చి స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలోని పుర ప్రముఖులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ప్రత్యామ్నాయం చూపించాకే పనులు ప్రారంభించండి

రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోతున్న బాధితుల గోడు

హుస్నాబాద్ సెప్టెంబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు

హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు చేపట్టనున్న నాలుగు వరుసల రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న తమకు తగిన పరిహారం, పునరావాసం కల్పిస్తేనే కూల్చివేతలకు అనుమతిస్తామని చిగురుమామిడి బాధితులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అకవరం భవాని అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో షర్మిలకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు వరసల రహదారి విస్తరణ వల్ల మండల కేంద్రంలో దాదాపు 226 కుటుంబాలు నివాసాలు కోల్పోతున్నాయని, ప్రత్యామ్నాయం చూపించాకే పనులు ప్రారంభించాలని పట్టుబట్టారు. 66 ఫీట్ల రోడ్డు అయితే ఓకే 80 ఫీట్ల రోడ్డు వద్దు అన్నారు.కాగా, రహదారిని గ్రామం గుండా విస్తరించాలా లేక బైపాస్ నిర్మించాలా అనే అంశంపై గ్రామస్తుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.బాధితుల అభిప్రాయాలను విన్న ఆర్డీవో షర్మిలా మాట్లాడుతూ.. బైపాస్ ఏర్పాటుకు అవకాశాలు లేవు. తెలిపారు. బాధితుల ఆందోళనలను, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ గ్రామ సభలో సింగిల్ విండో చైర్మన్ చిట్టిమల్ల రవీందర్,తహసీల్దార్ కోడం కనకయ్య, ఎస్సై జగదీశ్వర్, ఆర్అండ్బీ ఏఈ సురేష్, ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కాల్వ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మూసి నీటిని విడుదల చేయాలి

- కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా
- అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 22

సూర్యాపేట: సూర్యాపేట మండల పరిధిలోని తాళ్లకాంపాడు, పెన్ పహాడ్ మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు మూసి ప్రాజెక్టు పరిధిలో 36, 37, 38, 40, తూముల కింద సుమారు 300 ఎకరాల వరి పొలాలను సాగు చేశామని కానీ మూసి నీరు రాక పొలాలు ఎండిపోతున్నాయని మంగళవారం మూసి నీటిని విడుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ హరి సింగ్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక ఎల్ నినో ప్రభావంతో కుంటల్లో, చెరువుల్లో నీళ్లు లేక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మూసి సాగు నీటిని కొన్ని రోజులు ఇచ్చి అర్ధాంతరంగా నీటిని నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేల రూపాయలు పెట్టి పెట్టుబడులు పెట్టి వరి పొలాలను సాగు వేశామని ప్రభుత్వం తక్షణమే స్పందించి మూసి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాళ్ల ఖమ్మంపహాడు, సింగిరెడ్డిపాలెం గ్రామాల రైతులు ఎలక సైదులు, కాసర్ల లింగారెడ్డి, బి, సీతారాములు, యానాల సత్యం, పేర్ల లింగయ్య, జి, ఎలమంచయ్య, కె, నరసయ్య, జి, గణేష్, జి, శివ, ఎం, మహేష్, జి, సతీష్,, కొమ్మ సైదులు, పేర్ల చిన్న వెంకన్న, గుండాల రాంబాబు, గుండాల లింగయ్య, కొమ్మ లింగయ్య, పేర్ల మల్లయ్య, పి, లింగయ్య, కె, గోపయ్య, నామ రవి, జి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్కు వుడ్ వీడ్కోలు

ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్ (2019 వన్డే, 2022 టీ20) లలో సభ్యుడిగా ఉన్న అతడు.. 11 ఏండ్ల కెరీర్లో 38 టెస్టులు, 70 వన్డేలు, 38 టీ20ల్లో ఇంగ్లిష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2015లో అరంగేట్రం చేసిన ఈ బౌలర్.. టెస్టుల్లో 119, వన్డేల్లో 80, టీ20ల్లో 54 వికెట్లు పడగొట్టాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020